శనివారం 12 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/






విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com







బంగాళాఖాతంలో అల్పపీడనం.. రాష్ట్రంలో ఐదురోజులు వానలు దంచుడే 2లో





బస్సు ఛార్జీలు పెంపు... టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ క్లారిటీ 2లో





జైలులో 'రామాయణం' నాటకం.. వానర వేషంలోని సీత కోసం వెళ్లి.. గోడ దూకి ఖైదీలు పరార్..! 3లో





అర్ధరాత్రి జమ్మూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత..కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల 3లో


# మరిన్ని పెట్టుబడులు పెట్టండి..

## ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ




ఇయ్యాల్టి న్యూస్, రంగారెడ్డి, అక్టోబర్ 14: రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ లో నూతనంగా ఏర్పాటు అవుతున్న ఫాక్స్ కాన్ కంపెనీ పనులను సోమవారం సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫాక్స్ కాన్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి, మంత్రి కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కంపెనీని సందర్శించారు. ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫాక్స్ కాన్ చైర్మన్ యాంగ్ లియూ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఫాక్స్ కాన్ కంపెనీని సీఎం కోరారు.

## ఎల్లుండి మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి...ఎందుకంటే...?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఎల్లుండి 17న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు హాజరవనున్నారు. తెలంగాణ నుండి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఓటమి గురించి చర్చించనున్నట్టు తెలుస్తోంది. అలాగే త్వరలో జరగబోయే మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్టు సమాచారం.

## మన మందుబాబులా మజాకా... దసర పండక్కి ఎన్ని కోట్ల మందు తాగారంటే... ?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: తెలంగాణలో మద్యం విక్రయాలు మరోసారి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. దసరా పండుగ నేపథ్యంలో రాష్ట్రంలో మద్యం ఏరులై పారింది. పండగ జరిగిన పది రోజుల్లోనే రాష్ట్రంలో దాదాపు వెయ్యి కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. బార్లు, మద్యం దుకాణాలతో పాటు పబ్బుల్లోనూ విక్రయాలు భారీగా పెరిగాయి. దీంతో ఖజానాకు మద్యం భారీగా ఆదాయం సమకూరింది. హైదరాబాద్ నగరంలోనే భారీ విక్రయాలు జరిగినట్లు అధికారులు తేల్చారు. పండుగ చివరి రోజైన శని, ఆదివారాల్లో అమ్మకాలు రెట్టింపు అయ్యాయి. మొత్తంగా ఈ 11 రోజుల్లో తెలంగాణలో వెయ్యి కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు అబ్కారీ అధికారులు చెబుతున్నారు. దీంతో మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర ఖజానాకు తక్కువ కాలంలోనే భారీగా ఆదాయం సమకూరింది. రాష్ట్రంలో 2,260 మద్యం దుకాణాలు, 1,171 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటు పబ్బుల్లో నూ మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఏటా దసరా సందర్భంగా మద్యం విక్రయాలు భారీగానే జరుగుతుంటాయి. ఈసారి కూడా అదే అంచనాతో ఎక్సైజ్ శాఖ ముందస్తుగా భారీ మద్యం నిల్వలను సిద్ధం చేసింది. అదే విధంగా ఆర్డర్లు వచ్చాయి. బార్లు, మద్యం దుకాణాల్లో భారీగా నిల్వలు ఉంచారు. దసరా ప్రారంభానికి ముందే అమ్మకాల జోరు మొదలైంది. సెప్టెంబర్ 30, 2024 వరకు 2,838.92 కోట్ల అమ్మకాలు జరిగాయి. ఇక అక్టోబర్ ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ.1,057.42 కోట్ల విలువైన 10.44 లక్షల కేసుల మద్యం విక్రయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదేవిధంగా 17.59 లక్షల కేసుల బీర్లు అమ్ముడయ్యాయి. విక్రయాల్లో రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉండగా, కరీంనగర్, నల్గొండ, వరంగల్ జిల్లాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పండుగ చివరి మూడు రోజులు అంతకు మించి అమ్ముడుపోయాయి. ఎక్సైజ్ డిపోల నుంచి రూ.205.42 కోట్ల విలువైన మద్యం రిటైల్ షాపులకు చేరింది. అందులో మద్యం, బీరు విక్రయాలు పోటీ పడ్డాయి. మనోళ్లు మద్యం తాగి మద్యానికే మత్తెక్కించేలా రికార్డు సృష్టించారు.

## సొంతూరు ప్రజలతో రేవంత్ దసరా సెలబ్రేషన్స్..

### 'గేమ్ ఛేంజర్' సాంగ్‌తో వీడియో షేర్ చేసిన సీఎం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది దసరా పండుగ సెలబ్రేషన్స్ తన సొంతూరులో జరుపుకున్న విషయం తెలిసిందే.. సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి. కాగా రేవంత్ రెడ్డి ఈసారి సన్నిహితులతో, బంధువులతో కుటుంబీకులతో, గ్రామ ప్రజలతో కలిసి దసరాను ఘనంగా జరుపుకున్నారు. ఊరి ప్రజలతో మన సీఎం పలు కార్యక్రమాల్లో పాల్గొని సరదాగా గడిపారు. రేవంత్ సొంతూరు ప్రజలతో సెలబ్రేట్ చేసుకొన్న దసరా సెలబ్రేషన్స్ వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి నెట్టింట షేర్ చేసిన వీడియోకు మెగా హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' చిత్రంలోని 'రా మచ్చ రా మచ్చ' పాటను యాడ్ చేసి పంచుకున్నారు. దీంతో మెగా హీరో రామ్ చరణ్ అభిమానులు రేవంత్ షేర్ చేసిన వీడియోను నెట్టింట తెగ వైరల్ చేస్తూ హ్యాపీ కామెంట్స్ చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వీడియోకు.. 'గంటలు క్షణాల్లా గడిచిపోయాయి. అనుబంధాలు శాశ్వతమై మిగిలాయి. కొండారెడ్డిపల్లిలో ఈ దసరా నా జీవన ప్రస్థానంలో ఆత్మీయ అధ్యాయ'. అంటూ క్యాప్షన్ జోడించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో మస్తు ట్రెండింగ్‌లో ఉంది.


## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు..

### నవంబర్1 నుంచి బీజేపీ ఉద్యమ బాట: కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2014 లో బీజేపీ సభ్యత్వ సేకరణ తర్వాత 2024 లో చేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. నూతనంగా గ్రామీణ మండల జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీ సేకరణ ఏర్పాటు చేస్తామన్నారు. నవంబర్ 1 నుంచి బీజేపీ ఉద్యమ బాట పట్టనుందన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 10 సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం వెనుకబడిందన్నారు. రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ సరిగా పథకాలు అమలు కాలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ తరహాలోనే వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి విమర్శించారు. పేదలకు ఇల్లు కట్టకుండా పేదల ఇళ్లను కోల్పున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం కూడగట్టుకుందని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేశారని%% కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో రూ.లక్ష 80 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఇంతవరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీకి ప్రజలు పట్ట కట్టారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకరించకుండా కూడా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ లో బీజేపీకి గణనీయంగా ఓట్ల శాతం పెరిగిందని పార్టీని కొనియాడారు. ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీకి అధిక ఓట్లు రావడం విశేషమన్నారు.

## కరీంనగర్ లో దసరా లక్కీడ్రా.... ప్రధాని మోదీకి జాక్ పాట్...?



ఇయ్యాల్టి న్యూస్, కరీంనగర్, అక్టోబర్ 14: మన నిత్య జీవితంలో చాలా వింతైన సంఘటనలు చూసి ఉంటాం.. ఆశ్చర్యకరమైన సంఘటనలు వింటూ ఉంటాం.. అలాంటిదే ఓ ఇంట్రెస్టింగ్ వార్త అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. దానికి సంబంధించిన ఓ వీడియో వైరల్‌గా మారింది. ప్రధాని నరేంద్ర మోదీకి లాటరీలో బహుమతి లభించింది. మోదీ ఈ లాటరీ టికెట్ కొనుగోలు చేయలేదు. మరి ఎలా సాధ్యం అని అనుకుంటున్నారా అక్కడే తిరకాసు ఉంది. నరేంద్ర మోదీకి విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆయనను ప్రత్యేకంగా అభిమానించే వాళ్లు చాలా మందే ఉంటారు. ఓ అభిమాని నరేంద్రమోదీ పేరు మీద లాటరీ టిక్కెట్ తీశాడు. దీంతో ఆ వ్యక్తికి లాటరీలో బహుమతి లభించింది. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో శ్రీ శక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఏర్పాటు చేసిన లక్కీ డ్రాలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. లక్కీ డ్రాలో పాల్గొన్న స్థానిక భక్తుడు ప్రశాంత్ ప్రధాని నరేంద్రమోదీ పేరు మీద డ్రాలో చిట్టీ కొనుగోలు చేశాడు. సోమవారం నిర్వహించిన లక్కీ డ్రాలో అనూహ్యంగా నరేంద్రమోదీ పేరు మీద ఉన్న చిట్టి రెండవ బహుమతిగా ఎంపికైంది. ఈయన పేరు రాగానే భక్తులు ఎగిరి గంతేశారు. అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నరేందర్ మోదీ పేరుపై బహుమతి గెలుచుకున్న భక్తుడు శ్రీ శక్తి యూత్ సభ్యులు మిక్సిని బహుమతిగా అందించారు. ఇప్పుడు.. ఆ బహుమతి గెలిచుకున్న వ్యక్తిని నరేంద్ర మోదీ అని పిలుస్తున్నారు.

## ముగిసిన ప్రొఫెసర్ సాయిబాబా అంతక్రియలు..ప్రముఖుల నివాళులు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: అణచివేతల ఆనవాళ్లను అడుగడుగునా ధిక్కరించిన ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ గోకరకొండ సాయిబాబా (జీఎన్ సాయిబాబా) కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సాయిబాబా నిమ్స్ దవాఖానలో చికిత్సం పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన భౌతికకాయాన్ని గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఉంచారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ జవహర్‌నగర్‌లోని లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న శ్రీనివాస హైట్స్ నుంచి సాయిబాబా అంతిమయాత్ర ప్రారంభించి అంతక్రియలు నిర్వహించారు...కాగా మౌలాలిలో ప్రొఫెసర్ సాయిబాబా భౌతిక కాయానికి పలువురు ప్రముఖులతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్ ప్రార్థించారు.కేటీఆర్ వెంట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బాల్క సుమన్, పల్లె రవి కుమార్, తుల ఉమతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

### రాష్ట్ర సచివాలయంలో

## గద్దర్ సినీ అవార్డుల కమిటీ మొదటి సమావేశం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: ప్రజాగాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు గద్దర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన తెలంగాణ పోరాటంలో చేసిన కృషిని గుర్తుంచుకునేలా.. రాష్ట్ర ప్రభుత్వం టాలీవుడ్ ఇండస్ట్రీలో.. గద్దర్ సినీ అవార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం పలువురు ప్రొడ్యూసర్లు, సినీ ప్రముఖులతో కలిసి ఓ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. కాగా ఈ రోజు రాష్ట్ర సచివాలయంలో గద్దర్ సినీ అవార్డుల కమిటీ మొదటి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరగ్గా.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అంటేనే ఆట, పాట ఈ తెలంగాణ ఆట, పాటను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్, తెలంగాణ సినీ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుంది. తెలుగు పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలని భట్టి చెప్పుకొచ్చారు. కాగా ఈ సమావేశంలో సీనియర్ నటుడు తనికెళ్ల భరణి, ప్రొడ్యూసర్ సురేష్ బాబు, దిల్ రాజు, డైరెక్టర్ హరీష్ శంకర్, సంగీత దర్శకుడు సుద్దాల అశోక్ తేజ. గద్దర్ సినీ అవార్డుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాగా ఈ మొదటి మీటింగ్ లో ఎటువంటి విషయాలపై చర్చించారనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు .. మోండా మార్కెట్ ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉద్రిక్తత



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: సికింద్రాబాద్? మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యాలమ్మ ఆలయంలోకి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి చొరబడి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడ్డ ఆగంతకులు విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో ఆలయ పరిసర ప్రాంతాలలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆలయం వద్దకు చేరుకున్న స్థానికులు వెంటనే నిందితులను పట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు స్థానికులను నిలువరించే ప్రయత్నం చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒకర్ని అరెస్టు చేశారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలయం వద్దకు వచ్చి సీపీ ఆనంద్‌తో కలిసి గర్భగుడిని పరిశీలించారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఆలయాలకు రక్షణ కల్పించాలని డిమాండ్? చేశారు. మరోవైపు కంటోన్మెంట్? ఎమ్మెల్యే శ్రీగణేశ్? కూడా ఘటనా స్థలికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



## బంగాళాఖాతంలో అల్పపీడనం.. రాష్ట్రంలో ఐదురోజులు వానలు దంచుడే....



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అవకాశం ఉందని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుపడ్డాయి. మంగళవారం నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## పండుగ పూట అన్నంత పని చేసిండు..ఇద్దరు కుమారులను బావిలో తోసి..తానూ దూకి..!



ఇయ్యాల్టి న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 14: అడిగినంత డబ్బు ఇవ్వకుంటే ఇద్దరు పిల్లల్ని చంపేస్తానని భార్యను బెదిరించిన ఓ కసాయి అన్నంత పనీ చేశాడు. భార్యపై పంతం నెగ్గించుకోవడానికి కన్నతండ్రే పిల్లల పాలిట కాలయముడయ్యాడు. దసరా పండగ రోజు ఇద్దరు చిన్నారులను బావిలో పడేసి, ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఇద్దరు బిడ్డల్ని ఒకేసారి పోగొట్టుకున్న ఓ తల్లి హృదయవిదారకంగా రోధించింది. ఈ దారుణ ఘటన కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడలో చోటు చేసుకుంది. నందివాడ గ్రామానికి చెందిన చిట్టెపు గుండ్రెడ్డి, సుగుణ దంపతుల చిన్న కుమార్తె అపర్ణకు మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలోని నయాగావ్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి (36)తో పదేళ్ల క్రితం వివాహం జరిగింది. గుండ్రెడ్డి, సుగుణ అల్లుడిని ఇల్లరికం తెచ్చుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి, అపర్ణ దంపతులు నందివాడలో నివాసం ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు విఘ్నేశ్‌రెడ్డి (6), చిన్న కుమారుడు అనిరుధ్ (4) ఉన్నారు. కొంతకాలంపాటు వీరి కాపురం సజావుగానే సాగినా.. కొద్ది రోజులుగా అపర్ణ, శ్రీనివాస్‌రెడ్డిల మధ్య కలహాలు మొదలయ్యాయి. ఇల్లరికం వచ్చానని తనను అత్తింటివారు చిన్న చూపు చూస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి మనోవేదనకు గురయ్యాడు. సెల్‌ఫోన్ రీఛార్జికి కూడా వాళ్లను డబ్బులు అడగవల్సి వస్తుందని స్నేహితుల వద్ద వాపోయేవాడు. ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి భార్య, అత్తింటి వాళ్లపై కోపం పెంచుకున్నాడు. ఎలాగైనా వాళ్లకు మనశ్శాంతి లేకుండా చేయాలని అనున్నాడు. దీంతో దసరా రోజు ఇద్దరు పిల్లలకు కొత్త బట్టలు వేయించుకుని, బైక్‌పై శమీ పూజకని తీసుకెళ్లాడు. భార్యను మాత్రం ఇంటి వద్దే వదిలేశాడు. చీకటి పడినా పిల్లలు, భర్త ఇంటికి రాకపోవడంతో అపర్ణ ఆందోళనకు గురైంది. ఈ క్రమంలో ఊరంతా వెతికారు. ఆదివారం ఉదయం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావి వద్ద శ్రీనివాస్‌రెడ్డి ఫోన్, చెప్పులు కనిపించడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బావిలో నుంచి ఇద్దరు చిన్నారులను బయటికి తీశారు. మోటార్లు వేసి నీటిని బయటికి తోడటంతో బావిలో శ్రీనివాస్ రెడ్డి మృతదేహం లభ్యమైంది. భర్త, ఇద్దరు పిల్లలను పోగొట్టుకున్న అపర్ణ రోదన మిన్నంటింది. బిడ్డల మృతదేహాలను గుండెలకు హత్తుకుని రోదించిన విధానం ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. పొలం వద్ద తెలిసిన వాళ్ల సెల్‌ఫోన్ నుంచి మహారాష్ట్రలోని తండ్రికి ఫోన్ చేసి నంబరు రీఛార్జి చేయాలని అడిగినట్లు కొందరు స్థానికులు చెబుతున్నారు.

## ఆనందోత్సాహాల నడుమ ఆలేరు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఇయ్యాల్టి న్యూస్, మహబూబాబాద్, అక్టోబర్ 14: మహబూబాబాద్ జిల్లా నెలికుదురు మండలం ఆలేరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. దాదాపు పద్నాలుగేండ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. అందులో మన వంజరి సామాజిక వర్గానికి చెందిన కుటుంబకులు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు పూర్వ తరగతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ సమ్మేళనంలో వంజరి ఉపాధ్యాయులు కాలేరు యాదగిరి, కాలేరు ప్రభాకర్ , కవిత , జై శ్రీ తో పాటు వంజరి విద్యార్థులు ఎదుగని ప్రియాంక, బవనుక మౌనిక, కాలేరు ప్రశాంత, పటేరు రాజు , కొండేరు సురేష్, కాలేరు శివరామకృష, ఎంకె సప్న, కాలేరు కార్తీక్, పటేరు భరత్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణాలోనే ఉంటాం.. కేంద్ర పరిపాలన ట్రెబ్యూనల్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: కేంద్ర పరిపాలన ట్రెబ్యూనల్ ను పలువరు ఐఏఎస్‌లు ఆశ్రయించారు. క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన అందులో ఉన్నారు. డీఓపీటీ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్ లో కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ముగ్గురు ఐఏఎస్‌లు పిటిషన్లలో పేర్కొన్నారు. అయితే ఏపీలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఐఏఎస్ సృజన కోరారు. ఈ నలుగురు ఐఏఎస్‌లు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కేంద్ర పరిపాలన ట్రెబ్యూనల్ రేపు ఈ పిటిషన్లపై విచారణ జరపనుంది. అయితే ఇటీవల తెలంగాణ కేడర్ కావాలని విజ్ఞప్తి చేసిన 11మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులకు కేంద్రం నో చెప్పింది. ఈ 11 మంది అధికారులు వెంటనే సొంత రాష్ట్రంలోనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు డీఓపీటీ ఆదేశాలు జారీ చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ గా పనిచేస్తున్న ఆమ్రపాలి.. తనకు తెలంగాణ కేడర్ కావాలని కోరింది. దీనిపై సమీక్షించిన డీఓపీటీ.. తెలంగాణ కేడర్ ను కేటాయించే ప్రసక్తే లేదని తేల్చి చెబుతూ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు తెలంగాణ విద్యుత్ శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్ కూడా ఇదే ఆదేశాలు జారీ చేసింది. మొత్తం 11 మంది ఐఏఎస్‌లు తెలంగాణ కేడర్ కావాలని కేంద్రానికి రిక్వెస్ట్ పెట్టుకున్నారు. 2014 ఏపీ విభజన తర్వాత.. తెలంగాణ కేడర్ కావాలని కేంద్రాన్ని 11 మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులు కేంద్రాన్ని కోరారు.

## అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 14: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే... మరోవైపు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. పారిశ్రామిక అభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పై ఈరోజు ఆయన సంబంధిత శాఖల మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టాటా ఇన్నొవేషన్ హబ్ గురించి ప్రకటించారు. ఇన్నొవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎకోసిస్టమ్, మెంటార్ స్టార్టప్స్ గురించి ఈ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. ప్రతిదాన్ని ప్రముఖ బిజినెస్ గ్రూప్స్ మెంటార్ చేస్తాయని... డెవలప్ అవుతున్న సెక్టార్లలో టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్ కు కృషి చేస్తాయని చెప్పారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ సెంటర్లతో ఈ హబ్ అనుసంధానమై ఉంటుందని తెలిపారు.

## కేటీఆర్ కు దసరా విషెస్ చెప్పిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 14: దసరా పండుగ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేలు వివేక్, మాధవరపు కృష్ణరావుతో కలసి కేటీఆర్ కు పూలె బొకే అందజేసి దసరా పండుగ విషెస్ చెప్పారు.**



## స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణ... పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు..




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: లోకల్ బాడి ఎన్నికలను సాధ్యమైనంత తొందరగా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం, స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50 వేల వరకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయన్నారు. పదేళ్లలో బీర్ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9 నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంతో రైతులు గుర్తించాలని సూచించారు. సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారని పీసీసీ చీఫ్ మండిపడ్డారు. పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని%ౄ% ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బి అర్ ఎస్ కు నష్టం చేకూరుస్తుందని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ప్రజలను మభ్యపెడుతున్నాయన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని తెలిపారు. హైడ్రా, మూసి ప్రక్షాళన విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు. పేదలకు అన్యాయం జరగనివ్వమని తెలిపారు.

## కొండా సురేఖపై కేటీఆర్ పిటిషన్.. తదుపరి విచారణ 18కి వాయిదా




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14:రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాపై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షులు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ స్టేట్‌మెంట్లను కోర్టు రికార్డు చేయనుంది. తన పేరు ప్రతిష్టలకు భంగం కలిగించేలా మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ గతంలోనే లీగల్ నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేరొన్నారు. ఇచ్చిన గడువు ముగిసిన నేపథ్యంలో మంత్రిపై పరువు నష్టం దావా వేసినట్టు తెలిపారు. తాను ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, తొమ్మిదేండ్లకుపైగా రాష్ట్ర మంత్రిగా పనిచేశానని పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు.

## జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన రంగారెడ్డి కోర్టు




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను రంగారెడ్డి కోర్టు కొట్టివేసింది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇటీవల జానీ మాస్టర్ అవార్డు తీసుకునేందుకు కోర్టు అక్టోబర్ 6 నుంచి 10 వరకు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే, కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి కేసుతో పాటు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదైన నేపథ్యంలో కేంద్రం జానీ మాస్టర్‌కు ఇచ్చిన అవార్డును రద్దు చేసింది. ఈ కేసులో కొరియోగ్రాఫర్‌కు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని కోర్టును కోరారు. ఈ క్రమంలో ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు రెగ్యులర్ బెయిల్‌ను ఇచ్చేందుకు నిరాకరించింది. కేసు తీవ్రతతో పాటు బాధితురాలిని బెదిరించడం, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందన్న నాంపల్లి పోలీసుల వాదనలతో కోర్టు ఏకీభవించింది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి కేసులో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. గోవాలోని స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్‌ను తీసుకొని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఉప్పరపల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రెండో అదనపు జడ్జి ముందు హాజరుపరచగా.. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఆ తర్వాత నాలుగు రోజుల పోలీసుల కస్టడీకి ఇచ్చింది. అయితే, తనపై వచ్చిన ఆరోపణలు జానీ మాస్టర్ ఖండించారు.

## బస్సు ఛార్జీలు పెంపు... టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ క్లారిటీ..




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: పండగ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ బస్ ఛార్జీలు పెంచింది. దాదాపు 50-70శాతం ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఓ పోస్ట్ ద్వారా ఈ ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు. బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో టీజీఎస్‌ఆర్టీసీ విపరీతంగా టికెట్ ధరలు పెంచిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపారేశారు. జీవో ప్రకారం స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఛార్జీలను సంస్థ సవరించిందని.. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ప్రధాన పండుగులైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారని.. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుందని పేర్కొన్నారు. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుందని.. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయని తెలిపారు. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని స్పష్టం చేశారు. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చిందని పోస్ట్ లో పేర్కొన్నారు.

## సినీ నటుడు రాజేంద్రప్రసాద్‌కు కేటీఆర్ పరామర్శ



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14: ఇటీవలే తన కూతురు గాయత్రి ఆకస్మిక మరణంతో ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ తీవ్ర శోకసంద్రంలో ఉన్నారని తెలిసిందే. ఈ మేరకు ఆయనను పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పరామర్శిస్తున్నారు. సోమవారం రాజేంద్రప్రసాద్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.రాజేంద్రప్రసాద్ నివాసానికి వెళ్లిన కేటీఆర్ గాయత్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి.. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. రాజేంద్రప్రసాద్‌ను ఓదార్చిన కేటీఆర్ ఆయనలో మనోధైర్యాన్ని నింపారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్ తదితరులు ఉన్నారు. రాజేంద్ర ప్రసాద్‌కు ఒక కుమారుడు, కుమార్తె (గాయత్రి) ఉన్నారు. కాగా గాయత్రి కుమార్తె సాయి తేజస్విని బాలనటిగా మహానటి చిత్రంలో నటించింది.

## దివ్యాంగులకు మంత్రి సీతక్క గుడ్‌న్యూస్..త్వరలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 14:దివ్యాంగులు కంపెనీల చుట్టూ ఇకపై తిరగాల్సిన అవసరం లేదు. వారికి ఉద్యోగాలు కల్పించే దివ్యాంగుల జాబ్ పోర్టల్‌ను రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సోమవారం మహిళా సంక్షేమ శాఖలో 10 మందికి అపాయింట్?మెంట్? లెటర్స్? అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులు జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలు క్వాలిఫికేషన్ ప్రకారం ఉద్యోగాలు వస్తాయన్నారు.ప్రైవేట్ ఉద్యోగాల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక శాతం రిజర్వేషన్?ను నాలుగు శాతానికి పెంచే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల్లోనూ దివ్యాంగులకు రిజర్వేషన్ పాటిస్తామని మంత్రి చెప్పారు. బ్యాక్ లాగ్ పోస్టులకు త్వరలో భర్తీ చేయనున్నట్లు సీతక్క తెలిపారు. దీనిపై కసరత్తు జరుగుతోందని చెప్పారు. దివ్యాంగుల పరికరాల కోసం బడ్జెట్‌లో రూ.50 కోట్లు వెచ్చించినట్లు వివరించారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

# ఐటీ అండ... భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, అక్టోబర్ 14:దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్ స్టాక్స్ లో కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు లాభపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 591 పాయింట్ల లాభంతో 81,973 వద్ద ముగిసింది. నిఫ్టీ 163 పాయింట్లు పెరిగి 25,127 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: టెక్ మహీంద్రా (2.86%), హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (2.32%), ఎల్ అండ్ టీ (2.02%), ఐటీసీ (1.72%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (1.70%).టాప్ లూజర్స్:మారుతి సుజుకి (-1.85%), టాటా స్టీల్ (-1.49%), బజాజ్ ఫైనాన్స్ (-1.23%), యాక్సిస్ బ్యాంక్ (-0.68%), అల్ట్రాటెక్ సిమెంట్ (-0.67%).






## జైలులో 'రామాయణం' నాటకం.. వానర వేషంలోని సీత కోసం వెళ్లి.. గోడ దూకి ఖైదీలు పరార్..!




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 14: జైలు నుంచి తప్పించుకోవడానికి కొందరు ఖైదీలు వేసిన స్కెచ్.. పోలీసులకు దిమ్మతిరిగింది. దసరా సందర్భంగా తోటి ఖైదీలతో కలిసి రాయామణం నాటకం వేయాలని ఖైదీలంతా అనుకున్నారు. ఇదే విషయాన్ని జైలు అధికారులకు కూడా తెలిపారు. దీంతో వారు కూడా సరే అన్నారు. అంతే.. వాళ్లకు కావల్సిన మేకప్ సామగ్రితో సహా అన్ని సమకూర్చి, స్టేజ్, ఆడియన్స్ సర్వం సిద్ధం చేశారు పోలీసులు. ఇంతలో నాటకం ప్రారంభమైంది. రామాయణ నాటకం మాంచి రసపట్టులో ఉండగా వానరవేషం వేసిన కొందరు ఖైదీలు నాటకంలో భాగంగా అధికారుల కళ్లు గప్పి జైలు నుంచి తప్పించుకున్నారు. ఇదంతా.. జైలు నుంచి తప్పించుకోవడానికి ఖైదీలు వేసిన స్కెచ్ అని తెలుసుకున్న అధికారులు అవాక్కయ్యారు. ఈ విచిత్ర ఘటన ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ జైల్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో విజయదశమిని పురస్కరించుకుని హరిద్వార్ జైలులో కొందరు ఖైదీలు శనివారం రామ్‌లీలా నాటకాన్ని ప్రదర్శించారు. నాటకంలో కొందరు ఖైదీలు వానర వేషాలు ధరించారు. నాటకం రసవత్తరంగా సాగుతుండటంతో జైలు అధికారులు, సిబ్బంది, గార్డులంతా నాటకం చూడడంలో నిమగ్నమయ్యారు. దీంతో ఇదే అదునుగా భావించిన వానర వేషంలో ఉన్న ఇద్దరు ఖైదీలు సీత పాత్ర కోసం వెళ్లి, నిచ్చెన ద్వారా గోడ దూకి పరారయ్యారు. చోటు అనే మరో ఖైదీ మాత్రం నిచ్చెన పడిపోవడంతో తప్పించుకోలేకపోవడంతో పోలీసులకు దొరికిపోయాడు. జైలులో రామ్‌లీలా నాటకం వేయడానికి సరిగ్గా వారం రోజుల ముందు ఈ ముగ్గురు ఖైదీలు జైలు నుంచి పారిపోవడానికి ప్లాన్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. అయితే తప్పించుకున్న ఇద్దరు ఖైదీల ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు.పరారైన ఖైదీలలో.. జీవిత ఖైదు అనుభవిస్తున్న పంకజ్‌తోపాటు, కిడ్నాప్ కేసులో అండర్ ట్రయల్ ఖైదీగా ఉన్న రామ్‌కుమార్ చౌహాన్ అనే ఇద్దరు ఖైదీలు శుక్రవారం రాత్రి జైలు నుంచి తప్పించుకున్నట్లు హరిద్వార్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రమేంద్ర దోవల్ తెలిపారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని జైలర్ ప్యారేలాల్ సహా ఆరుగురు జైలు అధికారులను సస్పెండ్ అయ్యారని వెల్లడించారు. ఖైదీలను వీలైనంత త్వరగా తిరిగి అరెస్టు చేయడానికి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (సదర్) జితేంద్ర మెహ్రా నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. పంకజ్, రామ్‌కుమార్‌లు మరో ఖైదీ ఛోటూతో కలిసి పారిపోవాలని పథకం వేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసు వర్గాలు తెలిపాయి. రామ్‌లీలా నాటక సమయాన్ని సద్వినియోగ పరచుకుని జైలు నుంచి పారిపోవాలనుకున్నారు. ముగ్గురు కలిసి ముందుగా రెండు నిచ్చెనలను గుడ్డ ముక్కతో కట్టి గోడ పక్కన పెట్టారు. పంకజ్, రాజ్‌కుమార్ గోడను దాటగలిగారు. కానీ చోటూ నిచ్చెన ఎక్కడం ప్రారంభించగానే అది పడిపోయింది. దీంతో వీరి ప్లాన్ బెడిసికొట్టింది.

## నెక్స్ట్ టార్గెట్ బాబా సిద్దిఖీ కుమారుడే.. పోలీస్ వర్గాల వెల్లడి



ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, అక్టోబర్ 14: ఎన్సీపీ కీలక నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యతో ముంబై ఉలిక్కిపడింది. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీంతో పోలీసులు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ఇక తాజా విచారణలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాబా సిద్ధిఖీ కుమారుడు, ఎమ్మెల్యే జీషన్ సిద్దిఖీ కూడా బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు విచారణలో తేలింది. తండ్రి, కుమారులను చంపేందుకు కాంట్రాక్టు ఇచ్చినట్లు షూటర్లు విచారణలో వెల్లడించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

హత్య జరిగిన ప్రాంతంలోనే సిద్దిఖీ, ఆయన కుమారుడు ఉంటారని షూటర్స్ భావించి వచ్చినట్లు తెలిసింది. ఒకేచోట తండ్రి, కొడుకును చంపడానికి వచ్చారు. వీలులేకపోతే ఎవరు దొరికితే వారిని హత్య చేయాలని చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడించారు. జీషన్ సిద్దిఖీ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది. బాబా సిద్దిఖీపై ముగ్గురు దుండగులు ఆరు రౌండ్లు కాల్పులు జరపడంతో ప్రాణాలు కోల్పోయారు. దుండగులు ఆయనపై కాల్పులు జరుపుతున్న సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు వినిపించలేదు. సిద్దిఖీని తామే చంపామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఇదిలా ఉంటే త్వరలోనే మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హత్య జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. మరోవైపు బాలీవుడ్ నటులతో కూడా సిద్దిఖీకి మంచి సంబంధాలు ఉన్నాయి. మరోవైపు బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు కూడా భారీ భద్రత పెంచారు.

## అందమే పెట్టుబడి.. అబ్బాయిలే టార్గెట్.! ఎలా వలలో వేసుకోవాలో ఫుల్ ట్రైనింగ్..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 14: పేరు జాయ్ జెమిమా. వయసు 27ఏళ్లు. అందమే పెట్టుబడి.. సంపన్న వర్గాలే టార్గెట్.. ముగ్గులోకి దింపడానికో స్కెచ్చు. ఉన్నదంతా ఊడ్చేసి పరారవడమే బిజినెస్ ట్రిక్. మొన్న విశాఖలో బైటపడ్డ ఈ హనీ ట్రాప్ దందా.. స్థానికులని బెంబేలెత్తిస్తోంది. అంతేకాదు తామూ ఆ జెమియా బాధితులమేనంటూ పలువురు స్టేషన్‌కు క్యూ కడుతుండటం పోలీసులను షాక్‌కు గురిచేస్తోంది. ఆ కిలాడీ అరెస్ట్ కావడంతోనే.. బాధితులు బయటకొస్తున్నారు. ఇక కేసును ఫుల్ సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగానే ఈ హనీట్రాప్ ముఠా.. నెట్‌వర్క్ నడిపిస్తున్నట్లు గుర్తించారు. డిజిటల్ మార్కెటింగ్ చేస్తున్నానంటూ డబ్బున్న యువకులను పరిచయం చేసుకుని ట్రాప్ చేస్తున్నట్లు తెలిపారు. మాయలేడీ వేధింపులు తట్టుకోలేక ఒడిశా పారిపోయానంటూ ఓ బాధితుడు ఆశ్రయించడంతో పోలీసులే బిత్తరపోయారు. బెదిరించిన ప్రతీసారి లక్షల్లో సమర్పించుకున్నానని చెప్పడంతో.. ఆమె ఆన్‌లైన్ లావాదేవీలపై నిఘా పెట్టారు. నగదు లావాదేవీలపైనా ఆరా తీస్తున్నారు. హైదరాబాద్‌లోని పలువురు యువకులను కూడా ట్రాప్ చేసినట్లు గుర్తించారు. హైదరాబాద్ పోలీసులకు విశాఖ సీపీ బాగ్చి సమాచారం అందించారు. నిందితురాలి బ్యాంకు ఖాతాల్లోని క్యాష్‌ను ఇప్పటికే ఫ్రీజ్ చేశారు. ఈ వ్యవహారంలో చాలా మంది యువకులు చిక్కుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో నిందితుల ఆన్‌లైన్ లావాదేవీలపై పోలీసులు నిఘా పెట్టారు. వారి నగదు లావాదేవీలపై ఆరా తీస్తున్నారు. హైదరాబాద్‌లోని పలువురు యువకులను కూడా ట్రాప్ చేసినట్లు గుర్తించారు. హైదరాబాద్ పోలీసులకు విశాఖ సీపీ బాగ్చి సమాచారం అందించారు. నిందితురాలి బ్యాంకు ఖాతాల్లోని క్యాష్‌ను ఇప్పటికే ఫ్రీజ్ చేశారు. హనీట్రాప్ అంటే ఇది రొటీన్‌గా జరిగే హనీట్రాప్ కాదు. ఫుల్లీ అప్‌డేటెడ్ హనీట్రాప్. ముగ్గులోకి దింపడం.. ఫిజికల్ రిలేషన్‌షిప్ పెట్టుకోవడం.. ఆపై బ్లాక్‌మెయిలింగ్‌తో లక్షలకు లక్షలు గుంజడం. హనీట్రాపర్లు పాటించే ప్రాథమిక లక్షణం. కానీ.. ఈ జిగేల్ రాణి హనీట్రాప్ అంతకుమించిన ఇంట్రస్టింగ్ టాపిక్. ఎందుకంటే.. పెళ్లి చేసుకుందాం రా అంటూ సీక్వెల్ కూడా ఉందిక్కడ. ఇంతవరకు పెళ్లయిన మగాళ్ల మీద విసిరే వలపు వల గురించే విన్నాం. ఇది పెళ్లికాని ప్రసాదులే టార్గెట్‌గా జరిగిన హనీట్రాప్ దాడి. విశాఖలో ముసుగుసుందరి మాయలో పడి నిలువుదోపిడి సమర్పించుకున్న ఒక ఎన్నారై ఉద్యోగి సంఘటనతో తొలుత హనీట్రాప్ బయటపడింది. విశాఖలోని షీలానగర్‌కు చెందిన ఎన్నారై ఫ్యామిలి.. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న యువకుడు.. జిగేల్ రాణి వలపువలకు చిక్కేశాడు. తన పేరు కొరుప్రోలు జాయ్ జెమీమా అని.. మీ ఇంటికి దగ్గర్లోనే మురళీనగర్ ఎన్జీవోస్ కాలనీలో ఉంటున్నా.. అంటూ పరిచయం పెంచుకుంది. ఈలోగా ఇంటికి వెళ్లి అతడి తల్లిదండ్రుల్ని కూడా మాటల్లో పెట్టింది.


## పైకి చూసి సబ్బు పెట్టెలే... తీరా లోపల చెక్ చేయగా మైండ్ బ్లాంక్..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 14: కేటుగాళ్లు తెలివి మీరిపోయారు. పుష్పరాజ్‌ను మించి ప్లాన్లు వేస్తూ..మాదకద్రవ్యాలను రాష్ట్ర బోర్డర్లు దాటించేస్తున్నారు. అయితే పోలీసులు ఏమైనా తక్కువా ఏంటి.! వారి ఆటలు కట్టిస్తూ.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటున్నారు. ఇటీవల ఇలాంటి తరహా ఘటన ఒకటి అస్సాంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. మాదకద్రవ్యాలను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తోన్న ఓ అంతరాష్ట్ర ముఠాను సోమవారం అసోం స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) పట్టుకుంది. సదరు మాదక ద్రవ్యాలను రవాణా చేస్తోన్న ట్రక్కు నాగాలాండ్ నుంచి గౌహతికి వెళ్తున్నట్టు గుర్తించారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. ఇన్ఫార్మర్ల పక్కా సమాచారం మేరకు జొరాబత్ సమీపంలో పోలీసులు తనిఖీలు చేపట్టగా.. ఓ ట్రక్కును ఆపి.. చెక్ చేయగా.! హెరాయిన్‌తో నిండిన 45 సబ్బు పెట్టెలను కనుగొన్నారు, వాటి బరువు దాదాపు 537.2 గ్రాములుగా గుర్తించారు. ఆ ట్రక్కు డ్రైవర్ రణంజయ్ మండల్(46)ను అదుపులోకి తీసుకున్నారు. నాగోన్‌లోని బమున్‌కుచికి చెందిన మండల్, కమ్రూప్ జిల్లా, బసిస్తా పోలీస్ స్టేషన్ పరిధిలోని బెంగాలీ-బస్తీ ప్రాంతంలో నివాసం ఉండేవాడు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు పోలీసులు.


## కరోనా బారినపడ్డ వారిపై అమెరికా పరిశోధన

### సంచలన విషయాలు వెల్లడి



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 14: కోవిడ్-19 ఇన్ఫెక్షన్ కారణంగా గుండెపోటు, స్ట్రోక్, మరణాల ప్రమాదం మూడేళ్లపాటు పెరుగుతుందని అమెరికాలోని కొత్త పరిశోధన వెల్లడించింది. వ్యాక్సిన్ తీసుకోని వారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. ఈ పరిశోధనను అమెరికా యొక్క అతిపెద్ద వైద్య పరిశోధనా సంస్థ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (%చీ×ఎ%) విడుదల చేసింది. మునుపటి అనేక పరిశోధనలలో కూడా ఇదే వాదన జరిగింది. అయితే ఇన్ఫెక్షన్ తర్వాత మూడేళ్లపాటు ఈ ప్రమాదం కొనసాగుతుందని తేలిన తొలి పరిశోధన ఇదే. అంటువ్యాధి యొక్క మొదటి వేవ్ సమయంలో సోకిన వారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వైరస్ సోకని వ్యక్తులతో పోలిస్తే, మహమ్మారి ప్రారంభంలో కోవిడ్-19 బారిన పడిన వ్యక్తులకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం రెండింతలు ఉందని పరిశోధనలో తేలింది. తీవ్రమైన కోవిడ్ కేసులలో ఈ ప్రమాదం దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ఈ పరిశోధనను 'ఆర్టెరియోస్క్లెరోసిస్, థ్రాంబోసిస్, వాస్కులర్ బయాలజీ' జర్నల్‌లో ప్రచురించింది. ఎన్ఐహెచ్ యొక్క నేషనల్ హార్ట్, లంగ్, బ్లడ్ ఇన్స్టిట్యూట్ లో కార్డియోవాస్కులర్ సైన్సెస్ విభాగం డైరెక్టర్ డాక్టర్ డేవిడ్ గోఫ్ ఇలా అన్నారు. "ఈ పరిశోధన దీర్ఘకాలిక గుండె జబ్బులు మరియు కోవిడ్-19 యొక్క దాని ప్రభావాల గురించి ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తుంది . ఈ ఫలితాలను నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు చేయాలి. కరోనా వల్ల తీవ్రంగా అవస్థలు పడ్డవారిలో గుండె జబ్బులను నివారించడానికి ఇది వ్యూహాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది." అని పేర్కొన్నారు.

## ఆడపిల్ల పుడితే రూ.5 వేలు..14 హామీలతో సర్పంచ్ అభ్యర్థి అదిరిపోయే మేనిఫెస్టో..?




ఇయ్యాల్టి న్యూస్, యాదాద్రి, అక్టోబర్ 14: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఒకవైపు ప్రభుత్వం కసరత్తు చేస్తుండగానే.. మరోవైపు ఆశావాహులు కూడా సిద్ధమవుతున్నారు. అర్థ, అంగ బలంతోపాటు ఎన్నికల్లో ఇచ్చే హామీలపై కూడా ఆశావాహులు క్లారిటీగా ఉన్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకున్నా.. కొందరు అప్పుడే ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్నారు. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపూర్ చెందిన కొడారి లత మల్లేష్ కు రాజకీయాలపై ఆసక్తి ఎక్కువ. దీంతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆమె సిద్ధమవుతున్నారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొడారి లత మల్లేష్ .. గ్రామంలో దసరా, దీపావళి శుభకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేశారు. తాను సర్పంచ్ గా గెలిపిస్తే ఏ పనులు చేస్తానో తెలియజేస్తూ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. గ్రామ పంచాయితీలో గ్రామ ప్రజలందరికీ త్రాగునీరు ఉచిత సౌకర్యాన్ని కల్పిస్తామని, కులాలకు అతీతంగా దహన సంస్కారాల కోసం అవసరమయ్యే ఫ్రీజర్ బాక్స్, వైకుంఠ రథం, వాటర్ ట్యాంకర్ ను ఉచితంగా అందజేస్తామని హామీ ఇస్తున్నారు. ఎవరైనా చనిపోతే మృతుని కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఆడపిల్ల జన్మిస్తే రూ.5000 ఆర్థిక సహాయం ఇస్తామంటూ పెద్ద పెద్ద హామీలతో ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.గ్రామంలో అన్ని కులాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగ ఆడపడుచుల కోసం 30 కుట్టుమిషన్ల ట్రైనింగ్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, గ్రామంలో బస్తీ దావాఖాన, గ్రంథాలయం ఏర్పాటు వంటి 14 హామీలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. తనను గెలిపిస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చు పారదర్శక పాలన అందిస్తానని కొడారి లత మల్లేష్ చెబుతున్నారు.

## అర్ధరాత్రి జమ్మూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత..కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 14: అర్ధరాత్రి జమ్మూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను ఎత్తివేశారు. ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ నిర్ణయంతో సమైక్య రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన నోటిఫికేషన్‌లో జమ్మూ %డ% కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019 (34/2019) సెక్షన్ 73 ద్వారా అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 239, 239%ూ% జమ్మూ %డ% కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించి 31 అక్టోబర్ 2019 నాటి ఉత్తర్వు, జమ్మూ %డ% కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2019లోని సెక్షన్ 54 ప్రకారం రద్దు చేయబడింది. ఇకపోతే ఇటీవల ముగిసిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఈ నేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ వైస్ ప్రెసిడెంట్ ఒమర్ అబ్దుల్లా జమ్మూ కాశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రి కానున్నారు. కూటమి నేతగా ఆయన ఎన్నికయ్యారు. గతంలో ఉన్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీర్, లడఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత 31 అక్టోబర్ 2019న జమ్మూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన విధించబడింది. దీంతో ఇప్పుడు ఆరేళ్ళ తర్వాత జమ్ముకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేశారు.

### అమ్మాయిలను తాకే దుర్మార్గుల చేతులు నరకండి..

## బాలికలకు కత్తులు పంపిణీ చేసిన బీజేపీ ఎమ్మెల్యే



ఇయ్యాల్టి న్యూస్, బీహార్, అక్టోబర్ 14: బీహార్‌లో హింసను ప్రేరేపించేలా బీజేపీ ఎమ్మెల్యే చేసిన ప్రసంగం, ఆయన చర్యలు వివాదాస్పదంగా మారాయి. అమ్మాయిలను తాకిన దుర్మార్గుల చేతులను నరకాలంటూ పిలుపునిచ్చన ఎమ్మెల్యే మిథిలేశ్ కుమార్ విద్యార్థినులకు కత్తులను పంపిణీ చేశారు.విజయదశమి వేడుకల సందర్భంగా సీతామర్హి జిల్లాలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఎవరైనా దుర్మార్గులు మన సోదరీమణులను తాకడానికి ధైర్యం చేస్తే వారి చేతులను ఈ కత్తితో నరకాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL


https://epaper.eyyaltynews.com/

మంగళవారం 15 అక్టోబరు 2024




చూసి ముర్వాలే

## దీపావళికి గేమ్ ఛేంజర్ టీజర్! తమన్ ట్వీట్ వైరల్..




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 14:గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న మూవీ గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కియారా అద్వానీ హీరోయిన్. తమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్?రాజు, శిరీష్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అంజలి, శ్రీకాంత్, %యాజీ% సూర్య, సునీల్.. ఇలా చాలా మంది స్టార్స్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.ఇదిలా ఉంటే.. ఈ సినిమా టీజర్ దసరా కానుకగా వస్తుందని చాలా మంది భావించారు. అయితే.. దసరాకు టీజర్ రాలేదు. కానీ ఇప్పుడు తమన్ ట్వీట్ చూస్తుంటే ఈ చిత్ర టీజర్ దీపావళి వచ్చేలాగా ఉంది.గేమ్ ఛేంజర్ టీజర్ వర్క్ చేస్తున్నట్లు తమన్ చెప్పుకొచ్చారు. వెలుగుతున్న టపాసు ఎమోజీని పోస్ట్ చేశారు. దీన్ని చూస్తుంటే దీపావళి గేమ్ ఛేంజర్ టీజర్ వస్తుంది అని చెప్పకనే చెప్పినట్లుగా అర్థమవుతోంది.



## దసరా స్పెషల్..

## కృతిశెట్టి ట్రెడిషినల్ లుక్స్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 14:హీరోయిన్ కృతిశెట్టి తాజాగా దసరా సందర్భంగా సెలబ్రేషన్స్ లో పాల్గొని ఇలా ట్రెడిషినల్ లుక్స్ లో ఉన్న ఫొటోలు పోస్ట్ చేసింది.



## నడుము అందాలతో అక్కినేని కోడలు.. సోషల్ మీడియాలో శోభితా ఫోటోలు వైరల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 14:అక్కినేని వారసుడు నాగచైతన్యతో ఎంగేజ్‌మెంట్ తర్వాత శోభితా ధూళిపాళ్ల సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నది. ఈ అమ్మడు తాజాగా తన ఫోటోషూట్ ను ఇన్ స్టాగ్రామ్‌లో ఫోటో చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి.



## కొత్త సినిమా ఓపెనింగ్‌లో.. చీరకట్టులో సంయుక్త సందడి..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 14: హీరోయిన్ సంయుక్త తాజాగా తన కొత్త సినిమా ఓపెనింగ్ లో ఇలా చీరకట్టులో వచ్చి సందడి చేసింది.



## ‘వెల్ కమ్ బుల్లి మెగా హీరో’.. అప్పుడే విషెష్ చెప్పడం స్టార్ట్ చేసిన ఫ్యాన్స్..??

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 14:టాలీవుడ్ ముద్దుగుమ్మ లావణ్య త్రిపాఠి అందం, అభినయం, నటన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ సినిమాల్లో నటించే క్రమంలోనే మెగా హీరో వరుణ్ తేజ్‌తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమాయణం కొనసాగించిన వీరిద్దరు పెద్దల అంగీకారంతో అంగరంగ వైభవంగా వీరి ప్రేమ చిగురించిన చోటే వివాహం చేసుకున్నారు. అన్యోన్యంగా కలిసిమెలిసి జీవిస్తోన్న ఈ జంట వివాహానంతరం కూడా సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. ఇకపోతే సినీ ఇండస్ట్రీకి సంబంధించిన హీరో-హీరోయిన్ల గురించి తరచూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతూనే ఉంటాయి. తాజాగా మెగా కోడలు లావణ్య త్రిపాఠి తల్లి కాబోతుందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త తెగ వైరల్ అవుతోంది.


PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.